కాడెద్దుల రైతులకు సన్మానం


కాడెద్దుల రైతులను సన్మానిస్తున్న దృశ్యం

కాశినాయన : మండలంలోని ఇటుకుల పాడు గ్రామంలో భోగి సందర్భంగా పాలకొలను ఫౌండేషన్‌ వారి ఆధ్వర్యంలో కాడెద్దులు కలిగిన రైతులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జెడ్పీటీసీ సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ విశ్వనాథరెడ్డి కాడెద్దుల రైతులను సన్మానించారు.నిర్వాహకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మాధవరాయస్వామి ఆలయంలో సౌకర్యాలు కల్పిస్తాం

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

మైదుకూరు : మైదుకూరులోని శ్రీలక్ష్మీ మాధవరాయస్వామి ఆలయంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. సంక్రాంతి ఉత్సవాల్లో శనివారం భోగి పండుగ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్‌ భూమిరెడ్డి సుబ్బరాయుడు, కార్యనిర్వాహణాధికారి ప్రసాద్‌రావు సభ్యులు ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ పునరుద్ధరణ కమిటీ నాయకులు డాక్టర్‌ బద్వేలి సుబ్బరాయుడు, అంకాలు గారి నరసింహమూర్తి తదితరులతో ఆలయంలో అవసరమైన సౌకర్యాల గురించి ఎమ్మెల్యే మాట్లాడారు. తాగునీటి సౌకర్యం, మరుగు దొడ్లు, అదనపు అర్చకుల నియామకం అవసరమని వారు ఎమ్మెల్యేకు వివరించారు. అదే విధంగా సమీపంలో ఉన్న కోదండరామాలయంలో దూపదీప నైవేద్యాల కల్పన కూడా చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాధవరాయస్వామి ఆలయంలో తాగునీటి ట్యాంకు, మరుగుదొడ్ల ఏర్పాటుకు, కోదండరామస్వామి ఆలయంలో ధూప దీప నైవేద్యాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు ఎలిశెట్టి ప్రసాద్‌, వెంకటరత్నం, గురవయ్య, మున్సిపల్‌ చైర్మన్‌ మాచనూరు చంద్ర, కమిషనర్‌ రాముడు, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, గోశెట్టి లక్షుమయ్య, వీరభద్రుడు, కూశెట్టి రాయుడు, కిరణ్మయి, జ్వాలా, రాందాసు, రామచంద్ర, ఖాదర్‌, షరీఫ్‌, నాయబ్‌, దండు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


క్రీడాకారులతో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక ఎర్రగుంట్ల రోడ్డులోని ఏకో పార్కులో స్పోర్ట్స్‌ అండ్‌ వాకర్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన షెటిల్‌ టోర్నమెంట్‌ విజేతలకు శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో లాగే వాకర్స్‌కు రూ.150 చొప్పున ఫీజు వసూలు చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశానన్నారు. పార్కులో జిమ్‌, ఆడిటోరియం నిర్మాణానికి తన వంతు సహాయంగా రూ.10లక్షలు ఇస్తానని ఎమ్మెల్యే తెలపడంతో క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. వాకర్స్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు డాక్టర్‌ నాగార్జున, కార్యదర్శి ఎం.సుధాకర్‌బాబు, టౌన్‌ బ్యాంకు వైస్‌ చైర్మన్‌ అక్రమ్‌ గౌస్‌, పి.మహేశ్వరరెడ్డి, ఏసోబ్‌ హుసేన్‌, మహబూబ్‌బాషా, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ ఆవిష్కరణ

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మున్సిపల్‌ కార్యాలయంలో శనివారం తొగటవీరక్షత్రియ సేవా సంఘం రాష్ట్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

మైదుకూరు : సంక్రాంతి సందర్భంగా మైదుకూరులో ఈనెల 12 నుంచి స్పోర్ట్స్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్‌, కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌ మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో వాలీబాల్‌ విజేత దువ్వూరు జట్టు, రెండో స్థానంలో దువ్వూరు మండలం నేలటూరు జట్టు నిలిచాయి. వీరికి రూ.10వేలు, రూ.5వేలు నగదుతోపాటు కప్‌లను అందించారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో మైదుకూరుకు చెందిన వెంకీ ఈగల్స్‌, రెండో స్థానంలో శ్రీరామ్‌నగర్‌ జట్టు నిలిచాయి. వీరికి రూ.10వేలు, రూ.5వేలు నగదు బహుకరించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్‌ అసోసియేషన్‌ ప్రతినిధులు సునీల్‌, సందీప్‌, కొండయ్య, చందు, గౌస్‌, సురేష్‌, భైరవ మాట్లాడారు. పోటీల నిర్వహణకు సహకరించిన మున్సిపల్‌ కోఆప్షన్‌ సభ్యుడు దండు సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు భరత్‌ కుమార్‌రెడ్డి, మధుసూదన్‌శర్మ, మాచనూరు సుధీర్‌, సునీల్‌ కుమార్‌, సురేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

అలరించిన రంగవల్లుల పోటీలు

ప్రొద్దుటూరు : బొకరాపేటలో ఉన్న కోదండరామస్వామి ఆలయం వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విజేతలకు కౌన్సిలర్‌ ద్వార్శల భారతి బహుమతులు పంపిణీ చేశారు. ప్రథమ బహుమతి సాయిభార్గవి, తన్విలకు ముక్కు పుడక, ద్వితీయ బహుమతి పి.అరుణ హోంనీడ్‌ ఆర్టికల్‌, తృతీయ బహుమతి పి.వైష్ణవి స్టీల్‌ వాటర్‌ బాటిల్‌ అందించారు.

కల్యాణం.. కమనీయం


ప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణోత్సవం

ప్రొద్దుటూరు కల్చరల్‌ : స్థానిక బొల్లవరంలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భోగి పండుగ సందర్భంగా గోదాదేవి, శ్రీకృష్ణుని కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. స్వరకల్పన ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో అన్నమాచార్యుల కీర్తనల ఆలాపన, భక్తిగీతాలకు మహిళల కోలాటం అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గోనా ప్రభాకరరెడ్డి, కమిటీ సభ్యులు ఈఓ జగన్‌మోహన్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక పాతమార్కెట్‌లోని శ్రీలలితాదేవి, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీకృష్ణుడు గోదాదేవి కల్యాణోత్సవం నిర్వహించారు.శ్రీకృష్ణాలయంలో యాదవసేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడు గోదాదేవి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణాలయం యాద వ సేవా సంఘం అధ్యక్షుడు రాజగోపాల్‌ పాల్గొన్నారు.

దువ్వూరు : గుడిపాడు గ్రామంలో శనివారం నాయీబ్రాహ్మణుల కాలనీలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

శేషవాహనంపై మాధవరాయుడు

మైదుకూరు : సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం భోగిపండుగ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేతుడై మాధవరాయస్వామి శేష వాహనంపై ఊరేగారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

బద్వేలు అర్బన్‌ : సంక్రాంతిని పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధి 19వ వార్డులోని భాకరాపేట ఎస్సీ కాలనీలో వృద్ధులకు, నిరుపేదలకు మున్సిపల్‌ వైస్‌చైర్మన్‌ గోపాలస్వామి ఆధ్వర్యంలో శనివారం చీరలు, పంచలు పంపిణీ చేశారు.